## మొక్కు చెల్లించుకున్న ఎమ్మెల్యే బుయ్యని



వికారాబాద్, జనవరి 29 : ఆలంపల్లి శ్రీ అనంతపద్మనాభస్వామి దేవాలయంలో సోమవారం తాండూరు ఎమ్మెల్యే మనో హర్‌రెడ్డి మొక్కు చెల్లించుకున్నారు. స్వామి వారికి పట్టు వస్త్రాలు సమర్పించి, ఆలయంలో ప్రత్యేక పూజలు చేశారు. తాండూరు శాసన సభ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ నుంచి బరిలో నిలిచి గెలిచిన సం దర్భంగా మొక్కు చెల్లించుకున్నారు. ఇదిలా వుండగా ఎమ్మెల్యే బుయ్యని మనోహర్ రెడ్డిని సోమ వారం హైదరాబాద్‌లోని ఆయ న నివాసంలో పలువురు హోంగార్డులు కలిశారు. ఉద్యోగ భద్రత కల్పించడంతో పాటు, చనిపోయిన హోంగార్డుల కుటుంబాలకు ఉద్యోగాలు ఇవ్వాలని కోరారు. తమ సమస్యలు ప్రభుత్వం దృష్టికి తీసుకువెళ్లాలని కోరారు. ఈ కార్యక్రమంలో అశోక్, దయానంద్, కుమారస్వామి, హరిబాబు, చాంద్ పాషాత దితరులు పాల్గొన్నారు.

# చదువుతో పాటు ఆటలూ ముఖ్యమే



క్రీడా జ్యోతి వెలిగించి ఆటలపోటీలను ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే బుయ్యని

- తాండూరు ఎమ్మెల్యే బుయ్యని మనోహర్‌రెడ్డి
- తాండూరులో 12 ఎకరాల్లో మాడల్ స్టేడియం, పెద్దేముల్‌లో ఇండోర్ స్టేడియం ఏర్పాటుకు కృషి

పెద్దేముల్, జనవరి 29 : గ్రామీణ ప్రాంత క్రీడాకారుల్లో ఉన్న ప్రతిభను వెలికితీయడానికి తన వంతు కృషి చేస్తానని, తాండూరులో నియోజకవర్గంలో రాబోయే రోజుల్లో ప్రతి మండలంలో మండల స్థాయి క్రీడలు నిర్వహిస్తామని ఎమ్మెల్యే బుయ్యని మనోహర్‌రెడ్డి అన్నారు. సోమవారం మండల కేంద్రంలో క్రీడా సంకల్ప్ మండల స్థాయి క్రీడా పోటీలను జడ్పీటీసీ ధారాసింగ్‌తో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కార్పొరేట్ స్కూళ్లకు దీటుగా ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులు ప్రతిభ కనబరుస్తారని, విద్యార్థులు చదువుతోపాటు క్రీడలకు సమయం కేటాయించాలన్నారు. మండలంలో ఇండోర్ స్టేడియం ఏర్పాటుకు కృషి చేస్తానని, ఇందుకోసం ఐదు ఎకరాల స్థలాన్ని పరిశీలించాలని తహసీల్దార్‌ను ఆదేశిస్తామన్నారు. తాండూరు నియోజకవర్గస్థాయిలో 12 ఎకరాల్లో ఓ మాడల్ స్టేడియం నిర్మించడానికి కృషి చేస్తామని, అవసరమైతే అందుకు సీడీపీ నిధులను కూడా ఇస్తామన్నారు. మండల కేంద్రంలో బాలుర ఉన్నత పాఠశాల మైదానంలో అదనపు గదులు, ప్రాథమిక పాఠశాల బిల్డింగ్ నిర్మాణానికి నిధులు కేటాయించి అభివృద్ధి చేస్తామన్నారు. అంతకు ముందు విద్యార్థులు చేసిన సాంస్కృతిక కార్యక్రమాలు అందరిని అలరించాయి.అనంతరం ఎమ్మెల్యే క్రీడాజ్యోతిని వెలిగించి క్రీడలను ప్రారంభించారు. కార్యక్రమంలో వైస్ ఎంపీపీ మధులత, ఉపసర్పంచ్ శ్రీనివాస్‌రెడ్డి, డాక్టర్ సంపత్‌కుమార్, ఉత్తమ్‌చంద్, జనార్దన్‌రెడ్డి, రవిగౌడ్, ఎంఈవో వెంకటయ్యగౌడ్, తహసీల్దార్ కిషన్, ఎంపీడీవో లక్ష్మప్ప,ఆర్ఐ రాజురెడ్డి, నాయకులు మహిపాల్ రెడ్డి, పాఠశాల ఎస్ఎంసీ చైర్మెన్ ఎల్లారెడ్డి, ప్రవీణ్‌కుమార్ గుప్తా, గోపాలకృష్ణ, శోభమ్మ, గోపాల్‌రెడ్డి, జితేందర్ రెడ్డి, శ్రీని వాస్ రెడ్డి, రవిశంకర్, విద్యాసాగర్, రియాజ్, లొంక నర్సింహులు, గోపాల్, మైపూజ్, పీడీలు రాధాకృష్ణ,కేశవ రెడ్డి,పీఈటీలు రాజశేఖర్,రాజు,రవీందర్ రెడ్డి, ప్రశాంత్‌రెడ్డి, జ్యోతి, గోపిక, ప్రమోద్, మహిపాల్, హెచ్ఎంలు శంకర్,నర్సింహయ్య,అక్కమాదేవి, పీఆర్‌టీయూ మండల అధ్యక్షుడు రాజశేఖర్,ప్రధాన కార్యదర్శి నవీన్ కుమార్, ఉపాధ్యాయులు ద్యావరి నరేందర్‌రెడ్డి, చంద్రయ్య, సంగమేశ్వర్ విద్యార్థులు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.



డ్యాన్స్ చేస్తున్న పెద్దేముల్ బాలుర ఉన్నత పాఠశాల విద్యార్థులు

## రేపు జాబ్ మేళా



సిటీబ్యూరో/ఉస్మానియా యూనివర్సిటీ, జనవరి 29: ఉస్మానియా యూనివర్సిటీలోని యూనివర్సిటీ ఎంప్లాయిమెంట్ ఇన్ఫర్మేషన్ అండ్ గైడెన్స్ బ్యూరో (మోడల్ కెరియర్ సెంటర్)లో బుధవారం జాబ్ మేళా నిర్వహించనున్నట్లు బ్యూరో డిప్యూటీ చీఫ్ రాము ఒక ప్రకటనలో తెలిపారు. సియారా గ్రూప్‌లో మార్కెటింగ్ ఎగ్జిక్యూటివ్, టెలీకాలర్స్ ఉద్యోగాల కోసం ఈ మేళా నిర్వహిస్తున్నట్లు చెప్పారు. ఈ మేళాకు హాజరయ్యేందుకు పదో తరగతి, ఇంటర్, డిగ్రీ, పీజీ అర్హత కలిగిన వారు అర్హులన్నారు. అభ్యర్థులు తమ బయోడేటా, సర్టిఫికెట్లతో మేళాకు హాజరుకావాలన్నారు. ఇతర వివరాలకు 9885030364 నంబర్‌లో సంప్రదించాలని సూచించారు. జిల్లా ఉపాధి కల్పన శాఖ ఆధ్వర్యంలో 31న మల్లేపల్లిలోని ఉపాధి కల్పన శాఖ కార్యాలయంలో జాబ్‌మేళా నిర్వహిస్తున్నట్లు ఆ శాఖ జిల్లా అధికారి మైత్రిప్రియ తెలిపారు. గౌతమి మోడల్ స్కూల్, కల్కి హెచ్ఆర్ సొల్యూషన్ వంటి రెండు ప్రైవేటు సంస్థల్లో వంద వరకు ఖాళీలు ఉన్నాయని, అవకాశాన్ని యువత పెద్ద సంఖ్యలో సద్వినియోగం చేసుకోవాలని సూచించారు.

## బడ్జెట్‌పై బల్దియా కసరత్తు



సిటీబ్యూరో, జనవరి 29 (నమస్తే తెలంగాణ ): బడ్జెట్ ముసాయిదాపై జీహెచ్ఎంసీ కసరత్తు ముమ్మరం చేసింది. 2024-25 ఆర్థిక సంవత్సరానికి రెండు కేటగిరీల బడ్జెట్ ప్రతిపాదనలను రూపొందిస్తున్నది. జీహెచ్ఎంసీ నిధులకే చెందిన బడ్జెట్‌ను 'ఏ' కేటగిరీగా, ఇతర సంస్థల నుంచి అందే నిధులను 'బీ'గా చూపనున్నది. 2023-24 సంవత్సరానికి బడ్జెట్ రూ. 6,224 కోట్లుగా చూపగా..వచ్చే బడ్జెట్ కూడా దాదాపు రూ.6500కోట్ల మేర ఉండేలా ప్రతిపాదనలు సిద్ధం చేస్తున్నట్లు తెలిసింది. రెవెన్యూ ఆదాయం, ఖర్చులు, సర్‌ప్లస్ రెవెన్యూ, ప్రాపర్టీ ట్యాక్స్ ద్వారా రాబడి, పట్టణ ప్రగతి, టౌన్‌ప్లానింగ్ ద్వారా వచ్చే ఆదాయం, అప్పులు, ఇతర ఆదాయం తదితర అంశాలపై పరిగణనలోకి తీసుకుని బడ్జెట్ రూపకల్పన చేస్తున్నారు. ఇదే సమయంలో రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టే బడ్జెట్‌లో బల్దియా కేటాయించాల్సిన నిధులపై సోమవారం పురపాలక ప్రిన్సిపల్ సెక్రటరీ దానకిశోర్ కమిషనర్ రోనాల్డ్‌రాస్ నుంచి వివరాలు అడిగి తెలుసున్నారు. ఈ సందర్భంగా కమిషనర్ పవర్ పాయింట్ ప్రజంటేషన్ ద్వారా జీహెచ్ఎంసీ ఆర్థిక పరిస్థితిని వివరించారు. ఎస్ఆర్‌డీపీ, ఎస్ఎన్‌డీపీ రెండో దశ అధిక నిధులు మంజూరు చేయాలని కోరినట్లు తెలిసింది.

## సీసీ రోడ్డు పనులు ప్రారంభించిన ఎమ్మెల్యే

పెద్దేముల్, జనవరి 29 : ప్రజలకు కావాల్సిన మౌలిక వసతులను కల్పిస్తూ సంక్షేమ పథకాలను అమలుచేయడంలో ముందు ఉంటామని తాండూరు ఎమ్మెల్యే బుయ్యని మనోహర్ రెడ్డి అన్నారు. సోమవారం మండల పరిధిలోని చైతన్య నగర్‌లో ఎంజీఎన్ ఆర్ఈజీఎస్ నిధులతో నిర్మించిన సీసీ రోడ్డును సర్పంచ్ పి.లలిత, నాయకులతో కలిసి ప్రారంభించారు.కార్యక్రమంలో జడ్పీటీసీ ధారాసింగ్,వైస్ ఎంపీపీ మధులత,ఎంపీడీవో లక్ష్మప్ప,నాయకులు జితేందర్ రెడ్డి,మహిపాల్ రెడ్డి,నారాయణ రెడ్డి, విద్యాసాగర్, బాబుసింగ్,శ్రీనివాస్ రెడ్డి,గోపాల్,కిరణ్,లొంక నర్సింహు లు, శోభమ్మ, అంజిలయ్య, మహమూద్ పాల్గొన్నారు.

## క్యాలెండర్ ఆవిష్కరణ

దోమ,జనవరి 29 : మండల కేంద్రంలోని మండల ప్రజా పరిషత్ కార్యాలయ ఆవరణలో దివ్యాంగుల హక్కుల జాతీయ వేదిక 2024 నూతన క్యాలెండర్‌ను పంచాయతీ రాజ్ ఎంపీవో సోమలింగంతో కలిసి కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు మాలి విజయ్ కుమార్‌రెడ్డి సోమవారం క్యాలెండర్‌ను ఆవిష్కరించారు.ఈ కార్యక్రమంలో దివ్యాంగుల హక్కుల సాధన జిల్లా అధ్యక్షుడు దశరథ్, మహిళా కన్వీనర్ సావిత్రమ్మ, దోమ మండల అధ్యక్షుడు ఆనంద్, నాయకులు యాదవరెడ్డి, రమేశ్‌గౌడ్, యాదయ్య, మండల కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## ఇంటి పన్ను వసూలు పూర్తి కావాలి



సమావేశంలో మాట్లాడుతున్న డీఎల్‌పీవో అనిత

మర్పల్లి, జనవరి 29 : ఫిబ్రవరి 15 వరకు ఇంటి పన్నులు వసూలు చేయడం పూర్తి చేయాలని డీఎల్‌పీవో అనిత అన్నారు.. సోమ వారం మండల ప్రజా పరిషత్ కార్యా లయంలో పంచాయతీ కార్య దర్శులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ వందశాతం ఇంటి పన్నులు వసులు చేయాలని ఆమె సూచించారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో రాజ మల్లయ్య, ఎంపీవో సుశీల్ కుమార్ పాల్గొన్నారు.

## నేడు వేంకటేశ్వరాలయంలో పూజలు

చేవెళ్ల రూరల్, జనవరి 29 : చేవెళ్ల మండల కేంద్రంలోని వేంకటేశ్వరాలయంలో మంగళవారం పూజా కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు ఆలయ నిర్వాహకులు సోమవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. శ్రీవారి తిరుమల మహా పాదయాత్ర (41 రోజుల) లో భాగంగా మంగళవారం సాయంత్రం 4 నుంచి 7 గంటల వరకు శ్రీమద్భగవద్గీతా (18 అధ్యాయాలు, 700 శ్లోకాలు) పారాయణం, సాయంత్రం 7 నుంచి 9 గంటల వరకు వేంకటేశ్వర స్వామి కల్యాణం నిర్వహించనున్నట్లు తెలిపారు. కార్యక్రమం లక్ష్య సాధన ఫౌండేషన్ నిర్వహణలో గట్టు అరుంధతి రంగాచార్యుల పర్యవేక్షణలో జరుగనున్నదన్నారు.

## పదో తరగతి విద్యార్థులకు స్టడీమెటీరియల్ పంపిణీ



కులకచర్ల, జనవరి 29 : మండల పరిధిలోని కుస్మసముద్రం గ్రామ ఉన్నత పాఠశాల విద్యార్థులకు కాంగ్రెస్ పార్టీ బ్లాక్2 అధ్యక్షుడు కర్రె భరత్‌కుమార్ 10వ తరగతి విద్యార్థులకు స్టడీమెటీరియర్ అందజేశారు. కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ జిల్లా ఉపాధ్యక్షుడు భీంరెడ్డి, మండల అధ్యక్షుడు బీఎస్ ఆంజనేయులు, జైభీంయువశక్తి యువజన సంఘం అధ్యక్షుడు బాబు, వివేకానంద యువజన సంఘం అధ్యక్షుడు శ్రీరామ్, గ్రామపెద్దలు డేగ సాయన్న, పులి కొండయ్య, పులి రాఘవేందర్, పాఠశాల చైర్మన్ చెన్నయ్య, అధ్యక్షుడు సత్యం, షరీఫ్, సాజిత్, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.



దోమ,జనవరి 29: దోమ గ్రామ పంచా యతీ పరిధిలోని రెండో వార్డులో సర్పంచ్ రాజిరెడ్డి వార్డు మెంబర్ శిరీషతో కలిసి సోమవారం రోడ్డు పనులను ప్రారంభించారు.

## ప్రావిడెంట్ ఫండ్ ఇన్సూరెన్స్ అంశాలపై అవగాహన



ఉద్యోగులకు అవగాహన కల్పిస్తున్న అధికారులు

వికారాబాద్, జనవరి 29 : ఉద్యోగుల సమస్యలను పరిష్కరించడమే నిధి ఆప్కే నికత్ లక్ష్యమని ఈపీఎఫ్ అసిస్టెంట్ కమిషనర్ పి. రామసుబ్బయ్య, ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫీసర్ జి. వరప్రసాద్ అన్నారు. వికారా బాద్ జిల్లా కేంద్రంలోని ఈషా ఆసుపత్రిలో సోమవారం జరిగిన కార్యక్రమంలో వారు మాట్లాడారు. ప్రావిడెంట్ ఫండ్ ఇన్సూరెన్స్ తదితర అంశాలపై అవగాహన కల్పించారు. అదే విధంగా ఉద్యోగుల సమస్యలను అడిగి తెలుసుకున్నారు. మాదాపూర్ ఈపీఎఫ్ ప్రాంతీయ కార్యాలయం, హైదరాబాద్ వారి ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ కార్యక్రమంలో సిబ్బంది ఎస్. మురళీధర్, బి. రాకేశ్ తదితరులు పాల్గొన్నారు.

## రూ.20లక్షలతో అభివృద్ధి పనులు



బస్సు షెల్టర్ పనులను ప్రారంభిస్తున్న సర్పంచ్ విష్ణు వర్ధన్‌రెడ్డి

మంచాల, జనవరి 29: మండల పరిధిలోని ఆరుట్ల గ్రామంలో రూ. 20 లక్షల నిధులతో సీసీ రోడ్డు, బస్ షెల్టర్ పనులను సోమవారం సర్పంచ్ కొంగర విష్ణువర్ధన్‌రెడ్డి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మాజీ ఎమ్మెల్యే కిషన్‌రెడ్డితో పాటు ఎమ్మెల్యే మల్‌రెడ్డి రంగారెడ్డి అత్యధిక నిధులు కేటాయించడం వల్లనే నేడు గ్రామంలో సమస్యలను పరిష్కరించుకున్నట్లు చెప్పారు. కార్యక్రమంలో ఎంపీటీసీలు చీరాల రమేశ్, కావలి శ్రీనివాస్, ఉప సర్పంచ్ జంగయ్య గౌడ్, వార్డు సభ్యులు చీమర్ల గాలమ్మ, నూకం మమత, దూసరి రమేశ్, ఎండీ సద్దాం, రావుల కవిత, మానుపాటి వెంకటేశ్, రావుల ఆంథడాళు, ఎన్నిదుల స్వప్న, శివ, సహకార సంఘం డైరెక్టర్ జనార్దన్‌రెడ్డి, పంచాయతీ కార్యదర్శి వెంకటేశ్ పాల్గొన్నారు.

## గాంధీ మార్గాన్ని అనుసరించాలి



గాంధీ కింగ్ ఫౌండేషన్ సంస్థ మేనేజింగ్ ట్రస్ట్ ప్రొఫెసర్ ప్రసాద్‌ను సన్మానిస్తున్న దృశ్యం

మొయినాబాద్, జనవరి 29 : విద్యార్థులు గాంధీమార్గాన్ని అనుసరిస్తూ అహింసామార్గంలో నడవాలని గాంధీ కింగ్ ఫౌండేషన్ సంస్థ మేనేజింగ్ ట్రస్ట్ ప్రొఫెసర్ ప్రసాద్ అన్నారు. మండలంలోని తోలుకట్టా గ్రామంలో ఉన్న తెలంగాణ సాంఘిక సంక్షేమ చేవెళ్ల గురుకుల పాఠశాల/ కళాశాలను సోమవారం గాంధీకింగ్ ఫౌండేషన్ సంస్థ సందర్శించింది. విద్యార్థులతో మాట్లాడి పలు అంశాలపై అవగాహన కల్పించారు. మంచి అలవాట్లు నేర్చుకోవాలన్నారు. కార్యక్రమంలో చికాగోలోని ల్యూసైస్ యూనివర్సిటీ ప్రొఫెసర్ డాక్టర్ శ్రీరా శెట్టి, భాస్కర దవాఖాన సీఎస్ఆర్ డాక్టర్ క్రాంతి, కళాశాల ప్రిన్సిపాల్ రమాదేవి పాల్గొన్నారు.

## ఉత్తమ సేవలకు మంచి గుర్తింపు



డిప్యూటీ తహసీల్దార్ రమేశ్‌కుమార్‌ను సన్మానిస్తున్న పీఏసీఎస్ డైరెక్టర్ రత్నమ్మ

కులకచర్ల, జనవరి 29 : కులకచర్ల డిప్యూటీ తహసీల్దార్ రమేశ్‌కుమార్‌ను కులకచర్ల గ్రామానికి చెందిన పీఏసీఎస్ డైరెక్టర్ రత్నమ్మ, గ్రామస్తుల ఆధ్వర్యంలో సన్మానించారు. కులకచర్ల రెవెన్యూ శాఖలో ఉత్తమ అధికారిగా జిల్లా కలెక్టర్ చేతులమీదుగా అవార్డు అందుకున్న రమేశ్‌కుమార్‌ను సన్మానించారు. ఉత్తమ సేవలకు మంచి గుర్తింపు లభించిందని తెలిపారు. రెవెన్యూ సమస్యల పరిష్కారంలో రమేశ్‌కుమార్ పాత్ర ప్రశంసనీయమని పలువురు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామస్తులు, యువజన సంఘం నాయకులు పాల్గొన్నారు.

## అన్ని రంగాల్లో అభివృద్ధి



మొయినాబాద్, జనవరి 29: గ్రామాన్ని రంగాల్లో అభివృద్ధి చేశామని సర్పంచ్ గోరుకంటి రాజు అన్నారు. మండల పరిధిలోని చిలుకూరు గ్రామ పంచాయతీకి అనుబంధ గ్రామంగా ఉన్న అప్పోజిగూడలో గత ప్రభుత్వం ఎన్ఆర్ఈజీఎస్ నుంచి రూ.20 లక్షలు, గ్రామ పంచాయతీ రూ.2 లక్షల నిధులతో నూతన గ్రామ పంచాయతీని నిర్మించగా.. సోమవారం గ్రామ పంచాయతీ భవనాన్ని ప్రారంభించారు. కార్యక్ర మంలో ఉపసర్పంచ్ సురేశ్, వార్డు సభ్యులు హరిత, రాజు, సంధ్య, లత, స్వర్ణలత, కృష్ణ, కోఆప్షన్ సభ్యుడు కృష్ణారెడ్డి, ముఖేష్, పద్మ, పాల్గొన్నారు.

పంచాయతీ భవనాన్ని ప్రారంభిస్తున్న సర్పంచ్ గోరుకంటి రాజు

## రాష్ట్రాన్ని సాధించిన ఘనత కేసీఆర్‌దే

**మాజీ మంత్రి, ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డి**

బడంగ్‌పేట, జనవరి 29: ప్రాణాలను సైతం లెక్క చేయకుండా తెలంగాణ రాష్ట్రాన్ని సాధించిన మహా నాయకుడు బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ అని మాజీ మంత్రి, ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డి తెలిపారు. తొమ్మిదిన్నరేండ్లలో మాజీ సీఎం కేసీఆర్ చేయని పని.. సీఎం రేవంత్ రెడ్డి ఏం చేశారని అన్నారు. జిల్లెలగూడలోని ఎస్‌వైఆర్ గార్డెన్‌లో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆమె మాట్లాడుతూ.. ప్రాణాలను సైతం లెక్క చేయకుండా తెలంగాణ రాష్ట్రాన్ని సాధించిన కేసీఆర్‌ను తిట్టడమే పనిగా కాంగ్రెస్ మంత్రులు పెట్టుకున్నారన్నారు. గతంలో కేసీఆర్ చేసిన మంచి పనులను ప్రజల్లోకి తీసుకెళ్లాలని కార్యకర్తలకు సూచించారు. మిషన్ భగీరథ నీళ్లు ఎవరు తీసుకొచ్చారో ప్రజలకు వివరించాలని తెలిపారు. ఇచ్చిన హామీలను నెరవేర్చమంటే తప్పుడు ఆరోపణలు చేస్తున్నారని మండిపడ్డారు.



## ఉపాధ్యాయుల సమస్యలను పరిష్కరించాలి

కొడంగల్/బొంరాస్‌పేట, జనవరి 29 : కొడంగల్ నియోజకవర్గంలోని మండలాల్లో విద్యా వకాశాలు పెంచడానికి, రైతులకు సాగునీరు, యువతకు ఉపాధి, డీఎస్సీ నియామకం, పాఠ శాలల్లో మౌలిక సదుపాయాలు, విద్యార్థులకు పౌష్టికాహారం అందించేందుకు, యువతకు నైపుణ్య శిక్షణ ఇచ్చేందుకు ప్రభుత్వం కృషి చేయాలని తెలంగాణ ప్రాంత ఉపాధ్యాయ సం ఘం(తపస్) మండల నాయకులు సోమవారం కడా ప్రత్యేకాధికారి వెంకట్‌రెడ్డికి వినతిపత్రం అందజేశారు. ఉపాధ్యాయుల సమస్యల పరిష్కారానికి, పెన్షనర్ల వేతనాల చెల్లింపుల్లో జాప్యం నివారించాలని వారు కోరారు. కార్యక్రమంలో తపస్ నాయకులు కృష్ణయ్య, వెంకటయ్య, బాకారం చంద్రశేఖర్, మల్లయ్య తదితరులు పాల్గొన్నారు.

కడా ప్రత్యేకాధికారికి వినతిపత్రం అందజేస్తున్న తపస్ నాయకులు

## పార్లమెంట్ ఎన్నికలకు ఏర్పాట్లు చేయండి : కలెక్టర్



సమావేశంలో మాట్లాడుతున్న కలెక్టర్ శశాంక

ఇబ్రహీంపట్నం, జనవరి 29 : పార్లమెంట్ ఎన్నికల నిర్వహణకు ఏర్పాట్లు పూర్తి చేయాలని రంగారెడ్డి కలెక్టర్ శశాంక అధికారులకు సూచించారు. సోమవారం కలెక్టరేట్‌లో అధికారులతో సమావేశం నిర్వహించి కలెక్టర్ మాట్లాడారు. ప్రిసైడింగ్, సహాయ ప్రిసైడింగ్ అధికారులు, మైక్రో అబ్జర్వర్లు, సెక్టోరల్ ఆఫీసర్లు, ఫ్లయింగ్ స్క్వాడ్స్ బృందాలు, కౌంటింగ్ సూపర్‌వైజర్లు, సిబ్బందిని గుర్తించాలన్నారు. సరిపడా వాహనాలు, పోలింగ్ సామగ్రిని సిద్ధం చేసుకోవాలన్నారు. అన్ని పోలింగ్ కేంద్రాల్లో మౌలిక సదుపాయాలను పరిశీలించాలన్నారు. ఈ సమావేశంలో అదనపు కలెక్టర్ ప్రతిమాసింగ్, రెవెన్యూ అధికారి సంగీత, నోడల్ అధికారులు పాల్గొన్నారు.

నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్

WANTED

★ హరేకృష్ణ హోంకేర్, హైదరాబాద్ నందు వృద్ధులను, పేషెంట్స్‌ను చూసుకొనుటకు వర్కర్స్, నర్సులు కావలెను. ఉచిత వసతి, భోజనం, జీతం: 16K to 18K, ఏజెంట్ కమీషన్: 6K. 9640468899 / 9640258899.
NT-319424-AII

గమనిక: క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్/డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

## పౌష్టికాహారంతోనే రక్తహీనత దూరం



ధారూరు, జనవరి 29: రక్తహీనతతో ఉన్న విద్యార్థులు సరైన పోషకాహారం తీసుకోని, ఆరోగ్యాన్ని కాపాడుకోవాలని డాక్టర్ పూజా షిండే అన్నారు. సోమ వారం మండల పరిధిలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థులకు రాష్ట్రీయ బాల స్వస్థ కార్యక్రమంలో భాగంగా విద్యార్థులందరికీ రక్త పరీక్షలు చేశారు. పాఠశాలలోని 230 మంది విద్యార్థులకు వైద్య పరీక్షలు చేశారు.ఈ కార్యక్రమంలో ఫార్మాసిస్టు పి.రాము, ఏఎన్ఎంపీ జ్యోతి, పాఠశాల ప్రధా నోపాధ్యాయుడు రవీందర్ రెడ్డి, ఉపాధ్యాయుడు కమల్‌రెడ్డి పాల్గొన్నారు.

## ఫార్మా రైతులకు ప్లాట్లు అప్పగించాలి



ఆర్డీవో సూరజ్ కుమార్‌కు వినతిపత్రం అందజేస్తున్న రైతు సంఘం నాయకులు

కందుకూరు, జనవరి 29: ఫార్మాసిటీ ఏర్పాటు కోసం భూములు ఇచ్చిన రైతులకు ఎకరా భూమికి 121గజాల అలాట్‌మెంట్ పత్రం ఇచ్చారని వారందరికీ ప్లాట్లు అప్పగించాలని రైతు సంఘం నాయకులు డిమాండ్ చేశారు. సోమవారం మండల కేంద్రంలో ఆర్డీవో సూరజ్ కుమార్‌కు రంగారెడ్డి జిల్లా కార్యదర్శి డి.రాంచంద్ ఆధ్వర్యంలో నాయకులు వినతిపత్రం సమర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గత ప్రభుత్వం ఎకరాకు 121గజాల చొప్పున సర్టిఫికెట్లు ఇచ్చిందని.. వారికి ప్లాట్లు అప్పగించాలని డిమాండ్ చేశారు. అదే విధంగా కందుకూరు, నేదునూరు గ్రామాల్లో పేదలకు ఇండ్ల పట్టాలు ఇచ్చారని వారికి స్థలం చూపించలేదని తెలిపారు. ప్రభుత్వం స్పందించి పట్టా సర్టిఫికెట్లు ఉన్న వారికి ప్లాట్లు చూపించి పేదలను ఆదుకోవాలని కోరారు. కార్యదర్శి అంకగల్ల కుమార్, నాయకులు శ్రీనివాస్, సాయిలు, యాదయ్య, జంగయ్య పాల్గొన్నారు.

మన రాష్ట్రం మన పత్రిక
నమస్తే తెలంగాణ
Telangana Today
FOR LOCAL TO GLOBAL NEWS
పుట్టినరోజు, పదవీ విరమణ, వార్షికోత్సవ శుభాకాంక్షలు, వర్ధంతి, జయంతి, లీగల్ నోటీసులు మరియు ఇతర ప్రకటనల కొరకు ఈ దిగువ తెలిపిన నెంబర్లపై సంప్రదించగలరు.
ప్రకటనల విభాగం సెల్: 80966 77655
వికారాబాద్/పరిగి/ శంకర్‌పల్లి : 91827 77665
తాండూర్/కొడంగల్ : 80966 77668
ఇబ్రహీంపట్నం/మహేశ్వరం : 80966 77962